**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.30-09-2020న బుధవారం ఉదయం గం.11-30 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/68- కుమారి E.సులోచన గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము PET గా A.K.T.P.M.C.H.స్కూల్ నందు పని చేయుచున్నానని తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది:30-09-2020 నుండి అమలయ్యే విధముగా పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము సదరు అర్జీని నోటీసుగా భావించి పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules-44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు లేదా 60 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారురాలైన కుమారి E.సులోచన గారు ది: 22-02-1993 నుండి PET గా సర్వీసు నందు చేరియున్నారు. ఇప్పటికి 27 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి డేట్ ఆఫ్ బర్త్ 05-12-1961 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-12-2021 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూల్-44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 27 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:04-07-2020న నోటీసు జారీ చేసిన దరిమిలా ది.21-07-2020న వారి లేఖ ద్వారా సదరు పదవీ విరమణ నిర్ణయాన్ని కుమారి E.సులోచన గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము PET గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదైయున్నందున సదరు కుమారి E.సులోచన గారిని ది:30-09-2020 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

**(ఆర్.సి.K3-**111092/2020)

2/69 శ్రీమతి Y.శైలజ గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము **స్కూల్ అసిస్టెంట్** గా B.S.R.K.M.C.H. స్కూల్ నందు పని చేయుచున్నానని తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది: 30-09-2020 నుండి అమలయ్యే విధముగా పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం-44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము సదరు అర్జీని నోటీసుగా భావించి పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules-44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు లేదా 60 సంవత్సరములలోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారురాలైన శ్రీమతి Y.శైలజ గారు ది: 16-11-1989 నందు **స్కూల్ అసిస్టెంట్** గా సర్వీసు నందు చేరియున్నారు. ఇప్పటికి 27 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి డేట్ ఆఫ్ బర్త్ ది.14-07-1963 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది.31-07-2023 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూల్-44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 31 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హురాలు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:04-07-2020న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:08-07-2020 న వారి లేఖ ద్వారా సదరు పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీమతి Y.శైలజ గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము **స్కూల్ అసిస్టెంట్** గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదైయున్నందున సదరు శ్రీమతి Y.శైలజ గారు, **స్కూల్ అసిస్టెంట్** ది:30-09-2020 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(**ఆర్.సి.K3-**111316/2020)

3/70 శ్రీమతి పి.ఎల్.అన్నపూర్ణ, SGT, MPPELE స్కూల్, వణుకూరు, కృష్ణాజిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనల మేరకు, depute చేయమని Joint Sectretary to Government, A.P. వారు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 446 SGT(Telugu) పోస్ట్ లు వున్నాయి. 29 SGT Posts vacant గా నున్నాయి. ఒక Vacancy ను శ్రీమతి పి.ఎల్.అనుపమ, SGT, గారికి Deputation పై విజయవాడ నగరపాలక సంస్థకు, Medical Category నిబంధనలకు అనుగుణంగా Depute చేయుటకు సంబంధించిన విజయవాడ నగరపాలక సంస్థ నుండి No Objection Certificate జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-115990/2020)

4/71 శ్రీమతి యం.ఉషారాణి ఎస్.ఎ (హిందీ) నుండి ఎం.ఎం.కె.ఎన్.ఎం.హై స్కూల్, పాలకొల్లు నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనల మేరకు బదిలీ చేయమని డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నందున డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 4 ఎస్.ఎ (హిందీ) పోస్ట్ లు ఖాళీ ఉన్నందున సదరు శ్రీమతి యం. ఉషారాణి, ఎస్.ఎ (హిందీ), ఎం.ఎం.కె.ఎన్.ఎం. హై స్కూల్, పాలకొల్లు నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-**116337/2020)**

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.30-09-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.30-09-2020 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.30-09-2020 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/68 | ఆమోదించడమైనది. |
| 2/69 | ఆమోదించడమైనది. |
| 3/70 | ఆమోదించడమైనది. |
| 4/71 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.